ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్న వందరోజుల ప్రజాపాలన

● మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

ఎల్‌బీనగర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ వందరోజుల ప్రజాపాలన రాష్ట్ర ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నదని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఎల్‌బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ కాంగ్రెస్ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, ఎల్‌బీనగర్ ఇన్‌చార్జి మధుయాష్కీగౌడ్ అధ్యక్షతన ఆదివారం కర్మన్‌ఘాట్‌లోని కొత్తకాపు యాదవరెడ్డి గార్డెన్స్‌లో జరిగింది. సమావేశంలో మంత్రి తుమ్మల, మధుయాష్కీలతోపాటు మాజీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి సునీతామహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా రేవంత్‌రెడ్డికి ఘనవిజయాన్ని అందించినట్లు ప్రస్తుత ఎన్నికల్లో ఎంపీగా పట్నం సునీతామహేందర్‌రెడ్డిని కూడా గెలిపించాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల ముందు తుక్కుగూడలో నిర్వహించిన సోనియాగాంధీ సభతో తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ మీద అభిమానంతో ప్రజలు పార్టీని అధికారంలోకి తీసుకొచ్చారని అదేవిధంగా త్వరలో తుక్కుగూడలోని రాజీవ్‌గాంధీ ప్రాంగణంలో మల్లికార్జున ఖర్గే, రాహుల్‌గాంధీతో నిర్వహిస్తున్న భారీ బహిరంగసభను విజయవంతం చేసి పార్టీకి పట్టం కట్టాలని ఆయన పిలుపునిచ్చారు. బూత్‌స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలన్నారు. డివిజన్ స్థాయిలో సమావేశాలను నిర్వహించాలని ఆయన సూచించారు. సమన్వయ లోపం లేకుండా పార్టీ శ్రేణులు కలసికట్టుగా పనిచేసి పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇన్‌చార్జి మధుయాష్కీ మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ దుర్మార్గ పాలన వందరోజుల ప్రజాపాలనను ప్రజలు బేరీజు వేసుకుంటున్నారన్నారు. తమ ప్రభుత్వం అభివృద్ధిలో అన్నివర్గాలను కలుపుకుని ముందుకెళ్తుందన్నారు. ఎల్‌బీనగర్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తన ఆస్తులు, చేసిన కబ్జాలను కాపాడుకోవాలని మళ్లీ కాంగ్రెస్‌లోకి రావాలని ప్రయత్నిస్తున్నాడని ఆయన చెప్పారు. అతనిని కాంగ్రెస్ పార్టీలోకి రానిచ్చే ప్రసక్తేలేదని మధుయాష్కీ స్పష్టం చేశారు. మల్కాజిగిరి ప్రజలు ఇచ్చిన ఆత్మస్థైర్యంతో రేవంత్‌రెడ్డి సీఎం స్థాయికి ఎదిగారని ఆయన తెలిపారు. కార్యకర్తలు పట్టుదలతో పనిచేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. అభ్యర్థి సునీతా మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్‌బీనగర్‌లో ప్రధానంగా డ్రైనేజీ, మంచినీటి సమస్యలున్నాయని తనను గెలిపిస్తే వాటిని సీఎం దృష్టికి తీసుకెళ్లి అధిక నిధులు తెచ్చి పరిష్కరిస్తానన్నారు.



మాట్లాడుతున్న మంత్రి నాగేశ్వర్‌రావు

కాంగ్రెస్‌లో చేరిన లింగాల..


ఎల్‌బీనగర్ మునిసిపాలిటీ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు లింగాల నాగేశ్వర్‌రావు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మధుయాష్కీల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్, కార్పొరేటర్ సుజాతనాయక్, మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్‌గౌడ్, సామ రమణారెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జయమ్మ, గజ్జి భాస్కర్‌యాదవ్, కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్, సుజాతరెడ్డి, మాజీ కౌన్సిలర్లు మల్లారపు శాలిని, ఉమాశ్రీనివాస్, ఈశ్వరమ్మయాదవ్, పేంనాథ్‌గౌడ్, ఉమా శ్రీనివాస్, నాయకులు ఎస్వీ కృష్ణప్రసాద్, జిట్టా సురేందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రవికాంత్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కేఎల్లార్ సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిక

ఎల్‌బీనగర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి ఘనవిజయం సాధించడం ఖాయమని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కేఎల్ఆర్, టీపీసీసీ ప్రతినిధి దేప భాస్కర్‌రెడ్డిల సమక్షంలో అల్కాపురిలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా బీజేపీ దోపిడీ పాలనతో ప్రజలు విసిగిపోయారని ఈ క్రమంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా చేవెళ్లతో పాటు దేశవ్యాప్తంగా పార్టీని గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆర్‌కేపురం డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు లింగస్వామిగౌడ్, శ్రీనివాసులు, పగడాల ఎల్లయ్య, శ్యాంసుందర్‌గౌడ్, యాదవరెడ్డి, శ్రీనివాసులు, రమేష్, మధుయాదవ్, శంకర్, సుజాతరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కృష్ణారావు, అంజరావ్, స్వామిగౌడ్, సాయితేజరెడ్డి, పురుషరాజ్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేశారు. వారికి కేఎల్ఆర్, దేప భాస్కర్‌రెడ్డిలు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఆర్‌కేపురం డివిజన్ పార్టీ అధ్యక్షుడు పున్న గణేష్‌నేత, రాష్ట్ర యువజన నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి, పిట్ట హరినాథ్‌రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, బొడ్డుపల్లి మహేందర్, గట్ల రవీంద్ర, సురేష్, కాళిదాస్, సైదులు, శ్రీకాంత్‌రెడ్డి, విప్లవరెడ్డి పాల్గొన్నారు.



కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న తీగల కృష్ణారెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ అనితారెడ్డి



కేఎల్లార్, భాస్కర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్న బీఆర్ఎస్ నాయకులు

తీగల కృష్ణారెడ్డి సమక్షంలో..

ఎల్‌బీనగర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం తథ్యమని మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి జోస్యం చెప్పారు. ఆర్‌కేపురం బీఆర్ఎస్ నాయకులకు తీగల కృష్ణారెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, బేర బాలకిషన్‌లు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆర్‌కేపురం డివిజన్‌లోని ఎన్‌టీఆర్‌నగర్‌లో పార్టీ మైనారిటీ సెల్ నాయకుడు మహమ్మద్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తీగల మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీగా రంజిత్‌రెడ్డి ఘనవిజయం సాధించడం ఖాయమన్నారు. అనితారెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్‌రెడ్డిని గెలిపించడానికి కార్యకర్తలు కలసికట్టుగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ఆర్‌కేపురం డివిజన్ నాయకులు ఎస్‌కే మహ్మద్ హైమద్, పగడాల ఎల్లన్న, భూపాల్‌రెడ్డి, చామల శైలజారెడ్డి, మధవి, యశోద, రుకియా పాల్గొన్నారు.

ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సరూర్‌నగర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): మీర్‌పేట్ కార్పొరేషన్ జిల్లెలగూడలోని గాయత్రీనగర్‌లో గల శారదా లక్ష్మీ నరసింహస్వామి ఆలయ షష్ఠమ వార్షిక బ్రహ్మోత్సవాలు ఆదివారం దేవతామూర్తులకు మేలుకొలుపుతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు ఈ ఉత్సవాలను నిర్వహించనున్నారు. మొదటి రోజైన ఆదివారం తెల్లవారు జామున వేద పండితులు మంగళవాయిద్యాలతో దేవతామూర్తులకు మేలుకొలుపు పలికి, అనంతరం సుప్రభాతసేవ నిర్వహించారు. ఆ తర్వాత గణేశ ప్రార్థన, మహాసంకల్పం, పుణ్యాహవాచనం, దేవనాంది, రుత్విగ్వరణం, ప్రాకారశుద్ధి, అంకురార్పణ, నవోత్తర కలశ ప్రతిష్ఠాపన, ధ్వజారోహణ, ధ్వజాదివాస హోమం, దిగ్బలి, మహామంగళ హారతి తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. శృంగేరీ భారతీ తీర్థ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ బంగారయ్యశర్మ 'సనాతన ధర్మం-నేటి కర్తవ్యం' అనే అంశంపై ప్రవచించారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ అధ్యక్షుడు డీ.వెంకటేశ్వరరావు, సీఈవో డాక్టర్ బీఎస్ రవిశంకర్, రాజేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

జాతీయ సాఫ్ట్‌బాల్ ఫైనల్లో తెలంగాణ

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడాప్రతినిధి): జాతీయ సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ బాలికల జట్టు ఫైనల్ చేరింది. ఔరంగాబాద్‌లో జరుగుతున్న ఈ పోటీల్లో ఆదివారం ముగిసిన సెమీస్ పోరులో తెలంగాణ టీమ్ 8-2 స్కోరుతో ఆతిథ్య మహారాష్ట్ర జట్టును చిత్తు చేసింది. సోమవారం జరగనున్న ఫైనల్లో పంజాబ్‌తో తెలంగాణ అమీతుమీ తేల్చుకోనుంది.

పవర్ లిఫ్టింగ్ చాంపియన్ ప్రణయ్

ఉప్పల్: జాతీయస్థాయి పవర్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్-2024 పోటీల్లో ఉప్పల్‌కు చెందిన ప్రణమ్‌రాజ్ విజేతగా నిలిచారు. నోయిడాలో రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో అండర్-19 విభాగంలో 60కిలోల కేటాగిరీ వెయిట్ లిఫ్టింగ్‌లో 160కిలోలు, బెంచ్‌ప్రెస్‌లో 67.5కిలోలు, స్క్వాట్‌లో 95కిలోలు మొత్తంగా 322.5కిలోల బరువు ఎత్తి జాతీయ స్థాయిలో ప్రథమ బహుమతి అందుకున్నట్లు డబ్ల్యూపీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేఖ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఎన్నికలు బహిష్కరిస్తాం

● రోషన్‌దౌలా బస్తీవాసులు

చంపాపేట, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఎన్నో సంవత్సరాల నుంచి అపరిష్కృతంగా ఉన్న తమ బస్తీ సమస్యలను పరిష్కరించకుంటే జరగబోయే పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించనున్నట్లు రోషన్‌దౌలా బస్తీలవాసులు ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. హస్తినాపురం డివిజన్‌లోని రోషన్‌దౌలా బస్తీలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో బస్తీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లోజు రవీంద్రచారి మాట్లాడుతూ 22సంవత్సరాల నుంచి బస్తీలో తాగునీటికి ఇబ్బందిపడుతున్నట్లు, ఇంటింటికీ కులాయి కనెక్షన్ లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. మల్కాజిగిరి ఎంపీగా గతంలో పని చేసి ప్రస్తుతం సీఎంగా ఉన్న రేవంత్‌రెడ్డి తమ సమస్యలను 45రోజుల్లో పరిష్కరించకుంటే ఎన్నికలకు దూరంగా ఉండనున్నట్లు తెలిపారు. బస్తీ సమస్యలు తెలుపుకోవడానికి అధికారుల వద్దకు వెళ్తే అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి బస్తీ అభివృద్ధికి పట్టం కడుతారా లేక బస్తీ తరలింపునకు సహకరిస్తారో తేల్చాలని ఆయన డిమాండ్ చేశారు. 40సంవత్సరాల కిందట బస్తీ ఏర్పడిందని, బస్తీ పక్కన రక్షణ రంగ సంస్థ ఉండటంతో తమను వేరే చోటికి తరలిస్తామని చెప్పి మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని ఆయన ఆందోళన వ్య క్తం చేశారు. తమ బస్తీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని రవీంద్రచారి అన్నారు.



మాట్లాడుతున్న బస్తీ అధ్యక్షుడు రవీంద్రచారి

హాస్టల్ ఫీజు డబుల్

(3వ పేజీ తరువాయి)

రూ.1.60లక్షలకు పెరిగింది. మెయిన్స్‌కు గతంలో రూ.35వేల నుంచి రూ.40 వేలు తీసుకోగా ప్రస్తుతం రూ.50వేల నుంచి రూ.60 వేలు వరకు వసూలు చేస్తున్నారు. అలాగే గ్రూప్-2 రెండు నెలల శిక్షణకు గతంలో రూ.30వేలు ఉండగా ఇప్పుడు రూ.35వేలు తీసుకుంటున్నారు. గతంలో టెట్ శిక్షణకు రూ.8 వేలు తీసుకోగా ప్రస్తుతం రూ.10వేలు తీసుకుంటున్నారు. టీఆర్‌టీ కోచింగ్ ఫీజు గతంలో రూ.12వేల నుంచి రూ.16వేల వరకు ఉండగా ప్రస్తుతం రూ.15వేల నుంచి 20వేల వరకు వసూలు చేస్తున్నారు. గత ఫీజులన్నీ మెటీరియల్‌తో కలిపి నిర్ణయించినవి కాగా, ప్రస్తుతం కొందరు స్టడీ మెటీరియల్‌తో కలిపి వసూలు చేస్తుండగా, మరికొన్ని సెంటర్ల నిర్వాహకులు మెటీరియల్‌కు వేరుగా వసూలు చేస్తున్నారు.

హాస్టల్ ఫీజు రెట్టింపు

అదే సమయంలో హాస్టళ్లలో నెలవారీ చార్జీలను అమాంతం రెట్టింపు చేశారు. దిల్‌సుఖ్‌నగర్, చిక్కడపల్లిలోని సాధారణ హాస్టళ్లలో గతంలో వసతితో పాటు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, రాత్రివేళ భోజనానికి రూ.3,500 నుంచి రూ. 4,000 తీసుకున్నారు. ప్రస్తుతం ఆ ధర రూ.6 వేల నుంచి రూ.8వేలకు చేరింది. పైగా ఒక్కో గదిని నలుగురి నుంచి ఐదుగురికి కేటాయిస్తున్నారు. అటాచ్డ్ బాత్‌రూమ్‌లుండీ ఇద్దరు లేదా ముగ్గురు ఉండే గదులకు ఒక్కొక్కరికి రూ.10వేలు లేదా ఆపైన.. ఏసీ ఉన్న గదులకైతే రూ.15వేల వరకు వసూలు చేస్తున్నారు.

నాసిరకం భోజనంతో ఇబ్బందులు

అశోక్‌నగర్, చిక్కడపల్లి, దిల్‌సుఖ్‌నగర్, అమీర్‌పేట్‌లోని హాస్టళ్లలో కొంతమంది నిర్వాహకులు దొడ్డుబియ్యం, నాసిరకం కూరగాయలతో భోజనం అందిస్తున్నారని అభ్యర్థులు వాపోతున్నారు. రోజువారీగా గదులను శుభ్రం చేయించడం లేదని, నిర్వహణ అస్సలు బాగా లేదని మండిపడుతున్నారు. దీని వల్ల అనారోగ్యానికి గురవుతున్నామని వాపోతున్నారు. ఇదేమిటని అడిగితే.. ఉంటే ఉండండి, లేకుంటే వెళ్లిపోండని కటువుగా చెబుతున్నారని అంటున్నారు. ఫుడ్‌సేఫ్టీ అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలని, అప్పుడే హాస్టళ్ల పరిస్థితి మెరుగవుతుందని అంటున్నారు.

సౌకర్యాలు సరిగా లేవు

● అనిల్, జగిత్యాల

నేను దిల్‌సుఖ్‌నగర్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో టీఆర్‌టీ కోచింగ్ తీసుకుంటున్నాను. రెండు వారాల క్రితం ఇక్కడికి వచ్చి హాస్టల్‌లో ఉంటున్నాను. నెలవారీ హాస్టల్ ఫీజు రూ.6వేలు. ఫీజుకు తగినట్లుగా హాస్టల్‌లో సౌకర్యాలు సరిగా లేవు. గతేడాది జూన్‌లో గ్రూప్-2 కోసం వచ్చి ఇక్కడే హాస్టల్‌లో ఉన్నాను. అప్పుడు హాస్టల్ ఫీజు రూ.4వేలు ఉండేది. ఆరునెలల్లో రూ.2వేలు అదనంగా పెంచారు. కోచింగ్ తప్పనిసరి కావడంతో వసతులు సరిగా లేకున్నా నిర్వాహకులు అడిగినంత చెల్లించాల్సి వస్తున్నది.

ఫీజులను నియంత్రించాలి

● శ్యాం, పీడీఎస్‌యూ గ్రేటర్ అధ్యక్షుడు

నగరంలోని ప్రైవేట్ హాస్టళ్ల నిర్వాహకులు దోచుకుంటున్నారు. పోటీ పరీక్షలను అడ్డు పెట్టుకుని అభ్యర్థుల నుంచి కొంత మంది ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. డబ్బులు ఎక్కువ తీసుకుంటున్నా వసతులపై, భోజనం నాణ్యతపై దృష్టి పెట్టడం లేదు. జీహెచ్ఎంసీ అధికారులు హాస్టళ్లను తనిఖీ చేయాలి. ఫీజులను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలి.



తెలంగాణ విద్యుత్‌వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రొఫెసర్ కోదండరాం, తెలంగాణ జేఏసీ చైర్మన్ కె.రఘు

విద్యుత్‌కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

● టీజేఎస్ అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం

● విద్యుత్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

హైదరాబాద్ సిటీ, మార్చి 31(ఆంధ్రజ్యోతి): విద్యుత్ కార్మికుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదడంరాం అన్నారు. తెలంగాణ విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి-2871) రాష్ట్ర కార్యాలయాన్ని ఖైరతాబాద్ మింట్‌కాంపౌండ్‌లో తెలంగాణ జేఏసీ చైర్మన్ కె.రఘుతో కలిసి కోదండరాం ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రొ.కోదండరాం మాట్లాడుతూ ఎలాంటి సవాళ్లు ఎదురైన విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం పోరాడిన వ్యక్తి గాంబో నాగరాజు అని, భయపడకుండా కార్మికుల పక్షాన పోరాడినందకే ఈరోజు కార్యాలయం తిరిగి తెరుచుకుందన్నారు. కార్యక్రమంలో విద్యుత్ వర్కర్స్ యూనియన్ (బి-2871) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గాంబో నాగరాజు, ప్రధాన కార్యదర్శి నాగం సంతోష్‌రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ప్రశాంత్, ఉపాధ్యక్షుడు మురళీ, రాష్ట్రకార్యవర్గ సభ్యులు రమేష్, వెంకటేష్, సత్యం, బాలసిద్ధులు, దుర్గా ప్రసాద్, లక్ష్మణ్, బాలకృష్ణ, మనోజ్ పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద షియా ముస్లింల మాతం

చార్మినార్, మార్చి 31 (ఆంధ్రజ్యోతి): హజ్రత్ అలీ వర్ధంతిని పురస్కరించుకొని ఆదివారం షియా ముస్లింలు చార్మినార్ వద్ద మాతం నిర్వహించారు. ఇందులో వందలాదిమంది పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా షియా ఉలెమాలు మాట్లాడుతూ, ఇస్లాం రక్షణ కోసం సాగిన పోరాటంలో హజ్రత్ అలీ సైన్యాధిపతిగా విజయం సాధించారని, ఆయనను స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం చార్మినార్ నుంచి కాలికబర్ వరకు హజ్రత్ అలీ పంజా ఊరేగింపు నిర్వహిస్తామని చెప్పారు. ఊరేగింపు గుల్జార్ హౌజ్, పత్తర్‌గట్టి, మదీనా, దారుషిఫా గుండా సాగి కాలికబర్‌లోని ఇమామియా మసీదు వద్ద ముగుస్తుందని, అక్కడ సందేశం వినిపిస్తామని చెప్పారు. ఊరేగింపులో షియా ఉలెమాలు అలీ హైదర్ పరిష ఖిబ్లా, సయ్యద్ హైదర్ జైదీ, సయ్యద్ నజబ్ అలీ షఫత్, అబ్బాస్ నవాబ్, ఇనాయత్ అలీ బాకీ, మీర్ హైదర్ అలీ, హసన్ జైది, నిసార్ హుసేన్ హైదర్ అలీ,మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ పాల్గొన్నారు.

గ్రేటర్‌గా మారని సిటీ రేషన్

(3వ పేజీ తరువాయి)

కూడా ముందుకు జరగలేదు. నిజానికి తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందే శివారు రేషన్ వ్యవస్థ గ్రేటర్‌లో కలవాల్సి ఉంది. కానీ అధికారుల నిర్లిప్త ధోరణి, శివారు డీలర్ల అడ్డంకులతో గ్రేటర్ సీఆర్‌ఓ ప్రతిపాదనలు ఫైళ్లకే పరిమితమయ్యాయి.

ఇబ్బందులను తప్పించుకోవడానికి

సీఆర్‌ఓ పరిధిని గ్రేటర్ వరకు విస్తరింపజేస్తే శివార్లలోని మూడు సర్కిళ్లు కలుస్తాయి. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలలోని సగం దుకాణాలు, ఆహార భద్రత కార్డులు సీఆర్‌ఓ పరిధిలోకి వచ్చి చేరుతాయి. దీంతో ఆయా జిల్లాల పౌరసరఫరాల వ్యవస్థకు కొంత మేరకు నష్టం వాటిల్లే ప్రమాదముంది. అందుకే ఈ విలీనానికి కొంతమంది అధికారులే ఆసక్తి చూపడం లేదని సమాచారం.

డీలర్లలో ఆందోళన

జిల్లాల పౌరసరఫరాల వ్యవస్థ జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో పనిచేస్తుంది. జిల్లా పరిధి అధికారుల పనితీరుకు అలవాటు పడిన కొందరు రేషన్‌డీలర్లు, మిల్లర్లు 'గ్రేటర్ సీఆర్‌ఓ' ప్రతిపాదనలపై ఆసక్తి చూపడం లేదు. వారు ప్రస్తుతమున్న జిల్లాల అధికారుల పరిధిలోనే పనిచేయడానికి ఆసక్తి చూపుతున్నారు. గ్రేటర్ సీఆర్‌ఓలో శివారు సర్కిళ్లు కలిస్తే సీఆర్‌ఓ, డీఎస్‌ఓల పర్యవేక్షణ నిత్యం ఉంటుందని డీలర్లు భావిస్తున్నారు. కొత్తగా సీఆర్‌ఓ వ్యవస్థలో చేరితే నిరంతరం ఏదో ఒక ఇబ్బంది వస్తుందని, తనిఖీలు ఉంటాయనే ఆందోళన వ్యక్తమవుతున్నది. దీంతో వారు పెద్దగా ఈ అంశంపై శ్రద్ధ చూపడం లేదు.

రైతు సంక్షేమమే సహకార సంఘం ధ్యేయం

● సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): రైతు సంక్షేమమే సహకార సంఘం ధ్యేయం అని బాటసింగారం రైతుసేవా సహకార సంఘం చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ స్పష్టం చేశారు. ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని బాటసింగారం రైతుసేవా సహకార సంఘం ఆవరణలోని వైఎన్ఆర్ గార్డెన్‌లో చైర్మన్ భరత్‌కుమార్ అధ్యక్షతన సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రైతులు పలు సమస్యలను సంఘం దృష్టికి తీసుకువచ్చారు. రాజకీయాలకు తావులేకుండా సంఘంలో రైతులకు రుణాలు మంజూరు చేయాలని కవాడిపల్లికి చెందిన కొలన్ కొండల్‌రెడ్డి సభ దృష్టికి తీసుకువచ్చారు. రైతు చనిపోతే సంఘం ద్వారా అందిస్తున్న ఆర్థిక సహాయంలో కూడా రాజకీయాలు చేసి పలువురి రైతు కుటుంబాలకు ఆర్థిక సాయం అందించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. టూర్ల పేరుతో దుర్వినియోగం చేసిన డబ్బుల అవకతవకలపై విచారణ చేయాలని తారామతిపేటకు చెందిన వడ్డేపల్లి సతీష్‌కుమార్, పస్ట్ లోన్ మంజూరు అయిన వారికి లక్షల రూపాయలను ఎలా మంజూరు చేస్తారని లష్కర్‌గూడ గ్రామానికి చెందిన జంగమయ్యగౌడ్ ప్రశ్నించారు. అన్నింటిపై విచారణ చేయిస్తామని సంఘం చైర్మన్ భరత్‌కుమార్ స్పష్టం చేశారు. అనంతరం జడ్పీటీసీ బింగి దేవదాసుగౌడ్ మాట్లాడుతూ గత చైర్మన్ ఒంటెద్దు పోకడలతో సంఘం డైరెక్టర్లు కొత్త చైర్మన్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రుణాలను మంజూరు చేయాలని, రైతుల పక్షపాతిగా సంఘం పని చేయాలన్నారు. వేల నుంచి లక్షల రూపాయల రుణాల మంజూరులో జరిగిన అవకతవకలను బయటపెట్టాలని చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ నార్లకొండ మల్లమ్మయాదవ్, డైరెక్టర్లు చిన్నయాదిరెడ్డి, కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, బాలనర్సింహ, రాములు, లక్ష్మమ్మ, మహిపాల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, మేనేజర్ ఐలేష్, మాజీ చైర్మన్ పురం యాదగిరిరెడ్డి పాల్గొన్నారు.

కోరం రిజిస్టర్ లాక్కునే యత్నం.. పోలీసులకు ఫిర్యాదు

సంఘం సమావేశం ముగింపు దశలో సంఘం మాజీ చైర్మన్ లెక్కల విఠల్‌రెడ్డి కొంత మంది అనుచరులతో కలిసి అక్కడికి వచ్చారు. కోరం రిజిస్టర్‌లో సంతకం చేసే క్రమంలో సంఘం సూపర్‌వైజర్ నుంచి రిజిస్టర్‌ను లాక్కునే యత్నం చేశారు. ఆ సమయంలో సూపర్‌వైజర్ ప్రవీణ్ అడ్డుకునే ప్రయత్నం చేయగా అతడిపై దాడికి యత్నించారు. దాంతో అతడు సభపైకి వచ్చి చైర్మన్ భరత్‌కుమార్‌కు తెలిపారు. అక్కడికి వచ్చిన విఠల్‌రెడ్డి వర్గం కొద్ది సేపు గందరగోళం సృష్టించారు. తమను రిజిస్టర్‌లో సంతకాలు పెట్టకుండా అడ్డుకున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సంఘం సూపర్‌వైజర్‌పై దాడికి యత్నించిన వారిపై పాలకవర్గం ఆదేశాలతో అబ్దుల్లాపూర్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.



సంఘం సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ భరత్‌కుమార్

అంతరిక్ష పరిశోధనలో అద్భుత ప్రగతి

● చంద్రయాన్-3 కీలక శాస్త్రవేత్త అచ్యుత కమలాకర్

హైదరాబాద్ సిటీ, మార్చి 31(ఆంధ్రజ్యోతి) : అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ అద్భుత ప్రగతి సాధించిందని చంద్రయాన్-3 కీలక శాస్త్రవేత్త, భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ పూర్వ సంచాలకులు జ్యోశ్యుల అచ్యుత కమలాకర్ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశోధనల్లో స్వదేశీ పరిజ్ఞానం వినియోగించుకొని విజయవంతమైన ప్రయోగాలెన్నో ఉన్నాయన్నారు. ముఖ్యంగా 1962 నుంచి రాకెట్ ప్రయోగాల్లోనూ, 1980 నుంచి శాటిలైట్ లాంచింగ్‌తో దేశం ఆధునిక విశ్వ విజ్ఞాన శాస్త్ర రంగంలోనూ దూసుకుపోతున్నట్లు వివరించారు. తానా ప్రపంచ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఆన్‌లైన్ వేదికగా 'మన ప్రాచీన భారతీయ సాహిత్యం - ఆధునిక విశ్వ విజ్ఞాన శాస్త్ర వికాసానికి మూలం' అంశంపై సమావేశం జరిగింది. ముఖ్యఅతిథి జ్యోశ్యుల అచ్యుత కమలాకర్ భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ.. నేవిగేషన్, ఎర్త్ అబ్జర్వేషన్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, టెలీ కమ్యూనికేషన్, స్పేస్ సైన్సెస్, ప్లానెటరీ ఎక్స్‌ప్లోరేషన్, హ్యూమన్ స్పేస్ ఫ్లైట్, స్పేస్ సైన్సెస్ తదితర విభాగాల్లోనూ విప్లవాత్మక మార్పులకు, అద్వితీయమైన ప్రయోగాలకు నాంది పలికామని వివరించారు. స్పేస్‌లో వ్యర్థాలు పెరిగాయని, 30 మీటర్ల గ్రహ శకలం ఒకటి పడినా ఒక నగరం ధ్వంసమయ్యే ప్రమాదం ఉందని చెప్పారు. అలాంటి ప్రమాదాలకు తావు లేకుండా మన అంతరిక్ష పరిశోధనా సంస్థ ముందస్తు నివారణా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్వాహకుడు తోటకూర ప్రసాద్, రచయితలు నాగసూరి వేణుగోపాల్, ప్రతాప్ కౌటిల్య, తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఈటల రాజేందర్

కమ్మకుటుంబ సభ్యుల అభివృద్ధికి కృషి

● మల్కాజిగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్

వనస్థలిపురం, మార్చి 31(ఆంధ్రజ్యోతి): కమ్మకుటుంబ సభ్యుల అభివృద్ధికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎంపీ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. బీజేపీ వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు నూతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కమ్మకుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఈటల రాజేందర్ మాట్లాడుతూ కమ్మకుటుంబ సభ్యులందరికీ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటు వారికి అండగా ఉంటానన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి బీజేపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నానని, తనకు ఓట్లు వేసి గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం పనామా చౌరస్తాలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ గరికెపాటి మోహన్‌రావు, జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి, కొత్త రవీందర్‌గౌడ్, యలమంచలి భానుప్రసాద్, వల్లభనేని బాలాజీనాథ్, వాసు పాల్గొన్నారు.



కల్యాణంలో ఎమ్మెల్యే రంగారెడ్డి తదితరులు

ఘనంగా లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం

● ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మార్చి 30(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ శివారు మజీద్‌పూర్ గ్రామ పరిధిలోని మహ్మయి ఆలయంలో లక్ష్మీనర్సింహస్వామి కల్యాణం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎమ్మెల్యేకు సన్మానం చేసి స్వామి వారి తీర్థప్రసాదములు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టీ యెర్రవెళ్ల మారుతిసాగర్, జడ్పీటీసీ బింగి దేవదాసుగౌడ్, సిద్దంకి కృష్ణారెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దఅంబర్‌పేట్‌లో..

పెద్దఅంబర్‌పేట్ మున్సిపాలిటీ లక్ష్మారెడ్డి పాలెం మైత్రీ కుటీర్‌లోని మైసమ్మ కల్యాణం ఆదివారం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సిద్దంకి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నల్లపోచమ్మ ఆలయ వార్షికోత్సవం

సైదాబాద్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): ఐఎస్‌సదన్ డివిజన్ డీఎస్‌నగర్‌లో నల్లపోచమ్మ అమ్మవారి ఆలయ నవమ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బాసిర్ల హరినాథ్, బొమ్మల ప్రశాంత్, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మహమూద్‌అలీని కలిసిన బీఆర్ఎస్ అభ్యర్థి

చాదర్‌ఘాట్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గడ్డం శ్రీనివాస్‌యాదవ్ ఆదివారం మాజీ హోంమంత్రి మహమూద్‌అలీని ఆజంపురలోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా మహమూద్‌అలీ గడ్డం శ్రీనివాస్‌యాదవ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ తరఫున హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం పరిధిలో ప్రచారం చేసేందుకు తనతో కలిసి వస్తానని చెప్పినట్లు శ్రీనివాస్‌యాదవ్ తెలిపారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలతోనే నియోజకవర్గంలో ప్రజల ముందుకు వెళ్తానని ఆయన వెల్లడించారు.



ఎంపీ అభ్యర్థి శ్రీనివాస్‌యాదవ్‌ను సన్మానిస్తున్న మహమూద్‌అలీ

హుండీ లెక్కింపు

సరూర్‌నగర్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని అల్మాస్‌గూడ గ్రామంలో గల ప్రసన్నాంజనేయస్వామి ఆలయం పాలక మండలి సమావేశం ఆదివారం ఆలయ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై చర్చించారు. అనంతరం ఆలయ హుండీని లెక్కించగా భక్తులు రూ.1.30లక్షలు సమర్పించినట్టు తేలింది. సదరు సొమ్మును ఆలయంలో సౌకర్యాల కల్పన కోసం వెచ్చించనున్నట్టు కమిటీ ప్రతినిధులు చెప్పారు. ఆలయ కమిటీ చైర్మన్ బోయపల్లి రాఘవేందర్‌రెడ్డి, వైస్ చైర్మన్ సనరెడ్డి శేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు దిండు శ్రీనివాస్‌గౌడ్, రామిడి సుభాష్‌రెడ్డి, పడెడ్ల నరసింహారెడ్డి, రామిడి మహేందర్‌రెడ్డి, కోశాధికారి మురళి పాల్గొన్నారు.

కార్మిక నేత మహేశ్ సేవలు ప్రశంసనీయం



మహేశ్‌ను సన్మానిస్తున్న కురుమ సంఘం నేతలు

సైదాబాద్, మార్చి 31(ఆంధ్రజ్యోతి): బీఎంఎస్ జాతీయ నేతగా చవ్వ మహేష్ సేవలు ప్రశంసనీయమని పలువురు కొనియాడారు. చంచల్‌గూడ ప్రభుత్వ ముద్రణాలయంలో జూనియర్ మేనేజర్ హోదాలో ఉద్యోగ విరమణ చేసిన బీఎంఎస్ నేత మహేశ్‌కు కార్మిక, కాలనీల సంక్షేమ సంఘాలు, మాదన్నపేట కురుమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వినయ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సనరెడ్డి సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ నేత పగిల్ల శ్రీనివాస్‌రెడ్డి, కురుమ సంఘం నేతలు బర్ల శ్రవణ్‌కుమార్, దాసరి సాయిబాబా, సురేందర్, బీఎంఎస్ జాతీయ నాయకుడు లక్ష్మారెడ్డి, గవర్నమెంట్ ప్రెస్ రిటైర్డ్ డీజీఎం ప్రసాద్ పాల్గొన్నారు.